# గుడ్లవల్లేరు మండలం డోకిపర్రులో

## పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు

- హెలీపాడ్ వద్ద ఘన స్వాగతం పలికిన..
- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..కూటమి నేతలు
- డోకిపర్రు మహా క్షేత్రంలో స్వామివారిని
- దర్శించుకుని పూజలు చేసిన సీఎం చంద్రబాబు..
- ఎమ్మెల్యే రాము.. కూటమి నేతలతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు



**గుడ్లవల్లేరు డిసెంబర్ 14:** గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలో సీఎం చంద్రబాబు నాయుడు శనివారం సాయంత్రం పర్యటించారు. గ్రామంలోని హెలిపాడ్ వద్ద గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్,ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావు, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు సిఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎంకు నాయకులు పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం డోకిపర్రులోని శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి చేరుకున్న సీఎం చంద్రబాబు.. ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ముందుగా దేవస్థాన ప్రాంగణంలో ప్రదక్షిణలు నిర్వహించిన సీఎం చంద్రబాబు... స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీఎం చంద్రబాబుకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేయగా.. దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు శేష వస్త్రాలతో ఆలయ సాంప్రదాయం ప్రకారం సీఎం చంద్రబాబును సత్కరించి స్వామివారి ఫోటోను, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. డోకిపర్రు మహాక్షేత్రం అద్భుతమని దర్శన అనంతరం సీఎం చంద్రబాబు అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు ఇలాంటి క్షేత్రాలు మరిన్ని ఏర్పాటు కావాలనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డోకిపర్రు మహాక్షేత్రం విశిష్టతను కృష్ణారెడ్డి,వేద పండితులు... సీఎం చంద్రబాబుకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మరియు స్థానిక టిడిపి నాయకులతో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు. తిరుగు ప్రయాణంలో సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే రాముతో ప్రత్యేకంగా మాట్లాడారు. పర్యటన ముగిసిన అనంతరం హెలికాప్టర్లో సీఎం చంద్రబాబు గన్నవరం పయనమయ్యారు. హెలికాప్టర్ ఎక్కే ముందు నియోజకవర్గ నాయకులను ఎమ్మెల్యే రాము సీఎం చంద్రబాబు పరిచయం చేశారు. సీఎం చంద్రబాబు పర్యటనలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు,గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, వీరమాచనేని శివప్రసాద్, పురిటిపాటి వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ జ్యోతి, వీరమాచనేని రత్నాకరరావు,చేకూరు జగన్మోహన్రావు,జనసేన నాయకులు తోట చిన్నారి, పలువురు కూటమి నాయకులు అధికార ప్రముఖులు పాల్గొన్నారు.








### జర్నలిస్టులను దాడి చేయడం

# అమానుషం

- దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి :జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ




**అనంతపురం డిసెంబర్ 14 నవభూమి** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లి మండల కేంద్రంలో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ కవరేజీ కోసం వెళ్లిన కడప ప్రముఖ టీవీ ప్రతినిధులపై టీడీపీ నేతల దాడికి నిరసనగా అనంతపురంలో జర్నలిస్టులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ మీడియా అంటే ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధులు, వాస్తవాలను ప్రజల ముందు ఆవిష్కరించి, ప్రజలలో చైతన్యం తెస్తాయని, సమాజంలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని తెలియజేశారు. ప్రభుత్వ తీరుపై ప్రజలకు తెలియజేసేలా వాస్తవ కథనాలు రాసినప్పుడు, ప్రజాస్వామ్య పద్ధతిలో ఖండించాలే గానీ దాడులు, దౌర్జన్యాలకు దిగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం జెడ్పీటీసీ సభ్యుడు, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి,వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు , జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన నీటి సంఘ ఎన్నికలు



**ఎమ్మిగనూరు, డిసెంబర్ 14 (నవభూమి):** నందవరం మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో జడ్పీహెచ్ స్కూల్లో ప్రశాంత వాతావరణంలో నీటి ఎన్నికలు ముగిశాయి.సాగునీటి ఎల్ఎల్సి కాలువ నెంబర్ 32 కాలువ సాగునీటి ఎన్నిక ఏకగ్రీవం ముగతి, సోగనూరు,నందవరం, టిసి కులూరు,కనకవీడు, ఎల్ఎల్సి కాలువ 12 మంది గాను 11మెంబర్ల తెదేపా బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా 1 ఎల్ఎల్సీ కాలువ అధ్యక్షులుగా బి వీరేష్, ఎల్ఎల్సీ కాలువ ఉపాధ్యక్షులుగా బలరాం,,బోయ రామలింగ,సి.రాజన్న,సమియల్,పెద్దయ్య, పి.నబీసాబ్, రాంబాబు,నాగరాజు, ముగతి గ్రామానికి చెందిన విశ్వనాథ్ రెడ్డి,పెద్దనరసన్న, దమ్మిడి సోమేష్, ఎన్నికయ్యారు.సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులను టిడిపి నాయకులు అభినందించి, శాలువలు పూలమాలతో సత్కరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నందవరం ఎస్సై శ్రీనివాసులు పోలింగ్ బూతుల వద్ద, పోలీస్ సిబ్బందితో పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ జెర్మియ,వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, టిడిపి నాయకులు ముగతి భార్గవ్ యాదవ్, ఈరన్న, సోమేష్, చంద్ర, బడేసాబ్, దనుంజయ, విశ్వనాథ్, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## బావుడా ఛైర్మన్ సలగలను సన్మానించిన సమాజ వాది పార్టీ నాయకులు



**బాపట్ల - నవభూమి** పెద్దలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆదివారం రోజు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ %దీఖణూ% చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న మాన్యులు ప్రముఖ సామాజిక సేవకులు శ్రీ సలగల రాజశేఖర్ గారిని వారి క్యాంప్ ఆఫీసులో సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు సమన్వయంతో స్థానిక సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ మరియు సహచర మిత్రులు ఆనందరావు కాండ్రు శరత్ కుమార్ దర్శి భాస్కరరావు మోర్ల చిన వెంకటేశ్వరరావు కొమ్మన బోయిన వెంకట ఫణింద్ర కుమార్ తదితరులు కలిసి దుశాలువా పూల దండ మరియు మిఠాయిల పంపిణీతో ఆత్మీయ అభినందనలు తెలియజేయడం జరిగింది

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చర్యలు చేపట్టండి



**అనంతపురం డిసెంబర్ 14 నవభూమి** బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఎట్టి పరిస్థితులలోను ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. బహిరంగంగా మద్యం సేవించడం నిషేధమన్నారు. చట్టరీత్యా నేరమన్నారు. ప్రజాజీవనానికి ఆటంకం కలిగించే తాగుబోతులను అదుపులోకి తీసుకుని వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. రోడ్లు, నడకదారులు, పార్కులు, వ్యాపార దుకాణ సముదాయాలు, శివారు ప్రాంతాలు , వల్నరబుల్ ఏరియాలలో ప్రత్యేక దాడులు నిర్వహించి పబ్లిక్ న్యూసెన్స్ కింద చర్యలు తీసుకోవాలన్నారు.గడచిన 24 గంటలలో... బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 85 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 10 కేసులు నమోదు చేశారు.గడచిన 24 గంటలలో హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 530 కేసులు నమోదు చేశారు. రూ. 1,07,510/- లు ఫైన్స్ వేశారుఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 93 మందిని తనిఖీలు చేసి నలుగురిని పోలీసు స్టేషన్లకు తరలించారు.

### గుడివాడలో 9వరోజు

# 'మీకోసం మీ వెనిగండ్ల' ఉదయపు పర్యటన

- అస్తవ్యస్తంగా ఉన్న మనగుడివాడను..చక్కదిద్దడమే లక్ష్యం:ఎమ్మెల్యే రాము
- రోడ్ల వెంబడి ఇష్టం వచ్చినట్లు చెత్త వేస్తే జరిమానాలు తప్పవని హెచ్చరిక



**గుడివాడ పట్టణం డిసెంబర్ 14:** గత పాలకుల తప్పిదాలతో అస్తవ్యస్తంగా ఉన్న మన గుడివాడను చక్కదిద్దడమే తన లక్ష్యమని... స్వచ్ఛ గుడివాడ రూపకల్పనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. గుడివాడ పట్టణంలో ఎమ్మెల్యే రాము నిర్వహిస్తున్న "మీకోసం మీ వెనిగండ్ల " ఉదయపు పర్యటనలు 9వ రోజుకు చేరుకున్నాయి. శనివారం ఉదయం ద్విచక్ర వాహనంపై పట్టణ ప్రధాన రహదారుల్లో ఎమ్మెల్యే రాము పర్యటించారు. బస్టాండ్ సెంటర్లోని ఆటో స్టాండ్, కార్ల స్టాండ్ వద్ద అపరిశుభ్ర వాతావరణం ఉండడంతో ఎమ్మెల్యే రాము ఆగ్రహం వ్యక్తం చేశారు.పరిస్థితిలో మార్పు రాకుంటే చర్యలు తప్పవని స్థానికులతో ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రధాన రహదారుల వెంబడి రోడ్లపై ఇష్టం వచ్చినట్లు చెత్త వేయకుండా పరిసర వ్యాపారులు బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా పలువురు వ్యాపారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.పలుచోట్ల పరిసరాల పరిశుభ్రతకు వ్యాపారులు తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే రాము అభినందించారు. ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని.... మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే స్వచ్ఛ గుడివాడలో ముందడుగు పడుతుందని ఈ సందర్భంగా వ్యాపారులతో ఎమ్మెల్యే రాము అన్నారు.పర్యటనలో భాగంగా ఆయనను కలిసిన కళాశాల విద్యార్థులతో ఎమ్మెల్యే రాము కొద్దిసేపు ముచ్చటించారు..బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని విద్యార్థులకు ఎమ్మెల్యే రాము సూచించారు. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ ఎన్నిసార్లు చెబుతున్నా కొందరిలో మార్పు రావడంలేదని.. తీరు మార్చుకోకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తనకు ఎవరి మీద కోపం లేదని, అస్తవ్యస్తంగా ఉన్న మన గుడివాడను చక్కదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఉదయపు పర్యటనలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు,ఎమ్మెల్యే రాము,జూనియర్ జర్నలిస్ట్ గూడపాటి శ్రీకాంత్, వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు మండలం దోకిపర్రులో

## పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు దృశ్యాలు







### పెనుగొండ దర్గా జాతీయ సమైక్యతా పురస్కారం 2024

# అందుకున్న ఉమర్ ఫారూఖాన్

**పెనుగొండ(నవభూమి)::**పెనుగొండ దర్గా జాతీయ సమైక్యతా2024 పురస్కారాన్నిఅఖిల భారత షహీద్ టిప్పూ సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్,అందుకొన్నారు దక్షిణ భారత దేశంలో సుప్రసిద్ధి గాంచిన పెనుకొండ హజరత్ బాబాఫక్రొద్దీన్ దర్గా 752వ ఉరుసు సందర్భంగా పెనుగొండ దర్గా సందల్ మహల్ సమీపంలో వంశపారంపర్య పీఠాధిపతి తాజ్ బాబా గారి అధ్యక్షతన నేషనల్ ఇంటిగ్రేషన్ పురస్కారాల కార్యక్రమంఘనంగా జరిగింది కోవిడ్ మహమ్మారి సమయంలో కుల మతాలకు అతీతంగా అంత్యక్రియలు అనాధ శవ అంత్యక్రియలు 16000మందికి శస్త్ర చికిత్సలు ప్రసవాలకు.తలసీమియా బాధితులకు దాతల ద్వారా రక్తదాన%శీ% చేయించి సహకారం 60 సార్లు రక్త దానం చేసి.మత సామరస్యం పరమత సహనం సోదర భావం వసుధైక కుటుంబ నిర్మాణం లో పాలు పంచుకొన్నందుకు ఈ పురస్కారాన్నిఅఖిల భారత షహీద్ టిప్పూ సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్,కు పెనుకొండ దర్గా పీఠాధిపతి సజ్జాద్ ఏ నషీన్ తాజ్ బాబా గారు మరియు ప్రముఖ గజల్ గాయకుడు శ్రీనివాస్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ సలహా సలహాదారులు అహ్మద్ షరీఫ్ జస్జోత్ సింగ్ .ఆధ్యాత్మిక గురువులు రవిశంకర్.చరిత్ర కారులు సయ్యద్ నసీర్ అహ్మద్.అనంత సాహిత్య అకాడమీ అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా గారి చేతుల మీదుగా పురస్కారం అందు కున్నారు .దర్గా సందల్ మహల్ సమీపంలో సర్వమత సమ్మేళన కార్యకర్మం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గజల్ శ్రీనివాససులు హాజరయ్యి తన గజల్స్ ద్వారా మానవులంతా ఒక్కటే నని మన కులము,మతము, జాతి,వేరైనా మనం కొలిచే దెవుడొక్కడే అని పిలుపు నిచ్చారు.ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పీఠాధిపతి తాజ్ బాబా గారు మనందరికీ ఆదర్శమన్నారు.కార్యక్రమంలో సామాజిక కార్యకర్త,డాక్టర్ హేమలత సోదరి,బ్రహ్మకుమారి,తెలుగు,ఉర్దూ ముషాయిరా కార్యక్రమ%శీ% ఘనంగా జరిగింది.



## కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేసిన టిడిపి కూటమి ప్రభుత్వం



**దెందులూరు డిసెంబర్14 నవభూమి** దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీలో మసీదుపాడు గ్రామ శివారు నుండి వైయస్సార్ కాలనీ వరకు కొత్త కేబుల్ వేసి వీధిలైట్లు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చింత సుబ్బారావు యూనిట్ ఇన్చార్జ్ మారగాని సత్యనారాయణ చమ్మళ్లమూడి, రాము దొండ శ్రీను ,రవి , ఆళ్ల బాలాజీ . పలగాని మంగా రావు. టిడిపి నేత ఏనుగు కేబుల్ శీను. తెలుగు యువత నేత బొర్రా చందు. మాజీ ఎంపీటీసీ కొలంటి లక్ష్మీ భవానీ ప్రసాద్. తదితర కూటమి నాయకులు కలిసి వీధిలైట్లు స్విచ్ ఆన్ చేయడం జరిగింది.... మిల్లు బాబు యువసేన సభ్యులు ఉన్నారు

## దోసపాడు సాగునీటి వినియోగదారుల సంఘం

### అధ్యక్షుడిగా ఆత్తలూరి చంద్రశేఖర్,ఉపాధ్యక్షులుగా కర్రోతు దుర్గా ప్రసాద్



**దెందులూరు, డిసెంబర్ 14 నవభూమి** మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన దోసపాడు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా దోసపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నేత అత్తలూరి చంద్రశేఖర్ అధ్యక్షులుగా ఉండ్రాజవరం గ్రామానికి చెందిన కర్రోతు దుర్గాప్రసాద్ ఉపాధ్యక్షులుగా,నెంబర్లుగా గోరింక సులోమన్, కొప్పర్తి నాగరాజు, కొవ్వలి గ్రామం మాజీ సర్పంచ్ బూసి అప్రాయం లను నెంబర్లుగా ఎన్నుకోవడం జరిగిందని దోసపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోరింక ఏసోబు, గ్రామ సర్పంచ్ గోరింక ఏసు మణి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేడూరు వెంకటేశ్వరరావు, బొల్లె రాము,నేరుసు గంగరాజు,అత్తలూరి శ్రీనివాసరావులు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ రైతుల సాగునీటి సమస్యల పరిష్కారం ప్రభుత్వ లక్ష్యాలు ఆనుగుణంగా రైతుల అభివృద్ధి సంక్షేమానికి పనిచేస్తామని అత్తలూరి చంద్రశేఖర్ తెలిపారు. పోతునూరు సాగునీటి సంఘం అధ్యక్షులుగా చలసాని వెంకట రాంబాబు ఉపాధ్యక్షులుగా బొర్ల బసవయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వారిని ఘనంగా సన్మానించారు.

## కంచర దేవరకుంట సాగు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా కోరంశెట్టి శ్రీనివాసరావు ఎంపిక



**దెందులూరు ,డిసెంబర్ 14 : నవభూమి** దెందులూరు మండలం సానిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కంచర దేవర కుంట చెరువు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కోరం శెట్టి శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులుగా మచ్చెన రాజారావు, నెంబర్లుగా కోరంశెట్టి రామ్మోహన్రావు ,కోరంశెట్టి ప్రభాకర్, కోరంశెట్టి కృష్ణారావు ,అక్కినేని కూనే రావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ధామ వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారి తెలిపారు. నూతనంగా ఎంపికైన సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులను కమిటీ మెంబర్లను ఎలమర్తి శీను బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, వెన్నమనేని రాజా,డాక్టర్ పసుమర్తి మధు తో పాటు పలువురు వారిని అభినందించారు.


# జోష్ ఆలుక్కాస్ జువెలరీని

## ప్రారంభించిన సినీనటి పాయల్ రాజ్ పుత్

- జోష్ ఆలుక్కాస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు,డిసెంబర్ 14,(నవభూమి):**:నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డు అన్నమయ్య సర్కిల్ దగ్గర నూతన జోష్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,సినీనటి పాయల్ రాజ్ పుత్ లు పాల్గొని.. జోష్ ఆలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ ఆలుక్కాస్,పాల్ జె ఆలుక్కాస్,జాన్ ఆలుక్కాస్ లతో కలసి అట్టహాసంగా జోష్ ఆలుక్కాస్ జువెలరీ షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జోష్ ఆలుక్కాస్ చైర్మన్ జోన్ ఆలుక్కాస్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్ లో అన్నమయ్య సర్కిల్ దగ్గర 60వ జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూంను ప్రారంభించామన్నారు. ఈ జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, సినీనటి పాయల్ రాజ్ పుత్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం ప్రారంభం సందర్భంగా ప్రత్యేకమైన ఆఫర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ఆఫర్లలో 60000 విలువైన బంగారం ఆభరణాలు లేదా వజ్రాల కొనుగోలుపై బంగారు నాణ్యాన్ని అందిస్తున్నామన్నారు. ఈ ఆఫర్ డిసెంబర్ 18వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. అలాగే వజ్రాల ఆభరణాలపై 20 శాతం,ప్లాటినం ఆభరణాలపై 7 శాతం డిస్కౌంట్ లను కూడా వినియోగదారులు పొందవచ్చు అన్నారు. వెండి ఆభరణాలపై తరుగు చార్జీలు ఉండవని,ప్రతి కొనుగోలుపై ఒక ప్రత్యేక బహుమతి వినియోగదారులకు అందిస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లా ప్రజలందరూ జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూంను సందర్శించి.. ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి మూడు నెలలకోసారి

# మెగా జాబ్ మేళా నిర్వహిస్తాం

- జాబ్ మేళాను జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలి
- నిరుద్యోగ సమస్యకు పరిష్కారమే జాబ్ మేళా
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు,డిసెంబర్ 14,(నవభూమి)::**యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీని మెగా జాబ్ మేళా ద్వారా నెరవేరుస్తున్నామని.. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్ లో నేడు మెగా జాబ్ మేళా జరుగుతుందని... జాబ్ మేళాను జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ మూడు నెలల క్రితం సెప్టెంబర్ 14న నిర్వహించిన జాబ్ మేళాలో దాదాపు 1,000కి పైగా యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. రాష్టంలో నిరుద్యోగ సమస్య రూపుమాపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ బాబుల ప్రేరణతో వారి ఆకాంక్షల మేరకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. విపిఆర్ కన్వెన్షన్లో నేడు జరిగే మెగా జాబ్ మేళా సందర్భంగా 100కు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటాయన్నారు. ఈ సారి విప్రో,టెక్ మహేంద్ర లాంటి 14ప్రముఖ ఐటి కంపెనీలు జాబ్ మేళాలో ప్రాతినిధ్యం వహించనున్నాయన్నారు. ఈ సారి జరిగే జాబ్ మేళా ద్వారా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దాదాపు 10 వేల మందికి పైగా యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నిరుద్యోగుల కళ్ళలో ఆనందం చూడాలన్నది ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆశయమన్నారు. విపిఆర్ ఫౌండేషన్ నిర్వహించే సామాజిక సేవలో భాగంగా తమవంతు సహాయంగా నిరుద్యోగ యువత కోసం విపిఆర్ ఫౌండేషన్ జాబ్ మేళా నిర్వహిస్తుందన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే సోదరులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరులు గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా చాలా మంది పని చేసారని ప్రజల కోసం పని చేసే ఎంపి ని తొలిసారిగా చూస్తున్నానన్నారు. నిరుద్యోగ యువత కోసం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిల ఆధ్వర్యంలో విపిఆర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళా జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాసేవలో తరిస్తున్న వేమిరెడ్డి దంపతులను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విడవలూరు టిడిపి ఇంచార్జి అడపాల శ్రీధర్ రెడ్డి,యువ నాయకులు బెజవాడ వంశీ రెడ్డి,బుచ్చిరెడ్డి పాళెం టిడిపి ఇంచార్జి అడపాల అనీష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# దెందులూరు ఆర్‌సియం చర్చిలో 250 మంది విద్యార్థులకు దుస్తుల పంపిణీ





**దెందులూరు, డిసెంబర్ 14 : నవభూమి** దెందులూరు ఆర్.సి.యం విచారణ పరిధిలో విద్యా వ్యాప్తికి, చర్యలు తీసుకుని విద్యార్థులకు విద్యతోపాటు పుస్తకాలు ,పెన్నులు నూతన దుస్తులను అందిస్తున్నామని దెందులూరు ఆర్.సి.యం విచారణ గురువు గోడి అమ్మన్ రాజా అన్నారు. శనివారం దెందులూరు ఆర్.సి.యం చర్చ్ ఆవరణలో దెందులూరు గ్రామానికి చెందిన 250 మంది విద్యార్థులకు 4 లక్షల రూపాయలతో నూతన వస్త్రాలను కొనుగోలు చేసి విద్యార్థులకు రెవరెండ్ ఫాదర్ అమ్మన్ రాజా విద్యార్థులకు అందజేశారు .ఈ సందర్భంగా అమ్మన్ రాజా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని అభివృద్ధి చెందాలని విద్యార్థులు చిన్ననాటి నుండి సేవా,దయ, గుణం ఆధ్యాత్మికతతో మంచి మార్గం వైపు ప్రయాణం చేయాలని చిన్నారులను కోరారు. సంఘస్తుల కొరకు దెందులూరు గ్రామం కొరకు ఫాదర్ అమన్ రాజా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ గురువులు ఆర్ బాలరాజు ,కళ్యాణ్, తోట అజిత్, సంఘస్తులు పాల్గొన్నారు.

# గోపన్నపాలెం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడుగా చమ్మలమూడి రాము ఎంపిక



**దెందులూరు.డిసెంబరు 14 నవభూమి** మండలంలో ని గోపన్నపాలెం గ్రామ పంచాయతీ లో సాగు నీటి వినియోగం దారులు సంఘం అధ్యక్షుడిగా గోపన్న పాలెం గ్రామానికి చెందిన చమ్మలమూడి రాము ని నియమించిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి మిల్లుబాబు కు రాము కృతజ్ఞతలు తెలిపారు. గోపన్నపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింత సుబ్బారావు. టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ. ఏనుగు కేబుల్ శీను. యువనేత బోర్రా చందు.బజారు గణేష్.కొండేటి హనుమంతు.తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్రంలో క్రీడల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు

# ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారు

- ఎన్టీఆర్‌స్టేడియంలో నిర్వహిస్తున్న..స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము
- సీఎం చంద్రబాబు స్ఫూర్తితో గుడివాడలో క్రీడాకారులను ప్రోత్సహిస్తాను: ఎమ్మెల్యే రాము









**గుడివాడ డిసెంబర్ 14:** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని.. మౌలిక వసతులు కల్పిస్తూ క్రీడలను ప్రోత్సహించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ 44వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం పాల్గొన్నారు.ముందుగా రాష్ట్ర స్థాయి మీట్లో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులను ఎమ్మెల్యే రాము పరిచయం చేసుకున్నారు. అనంతరం జరిగిన ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా క్రీడలను కూడా దోపిడికి వాడుకోవడంతో రాష్ట్రంలో క్రీడల పరిస్థితి దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలను ప్రోత్సహించాలనె లక్ష్యంతో స్పోర్ట్స్ కోటాను పెంచుతూ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ఎంతో మంచి నిర్ణయమని కొనియాడారు. ప్రధానంగా గ్రామస్థాయి నుండి మౌలికవసతులు కల్పిస్తూ క్రీడలను ప్రోత్సహించేలా సీఎం చంద్రబాబు అనేక చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలియజేశారు.సీఎం చంద్రబాబు స్ఫూర్తితో గుడివాడలో క్రీడలను మరియు క్రీడాకారులను ప్రోత్సహించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము అన్నారు. క్రీడలు మానసిక ప్రశాంతత, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయన్నారు.వ్యక్తిగతంగా తనకు క్రీడలు అంటే ఎంతో ఇష్టమని.. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్ లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ నెలకొల్పిన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో.. ఆయన ఆశయాలకు అనుగుణంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, క్రీడల అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా స్టేడియంలో శిక్షణ పొందిన అనేకమంది క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడమే కాకుండా పతకాలు గెలుచుకొని గుడివాడ ఖ్యాతిని పెంచారని యలవర్తి శ్రీనివాసరావు తెలియచేశారు. అనంతరం పలు ఈవెంట్లలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఎమ్మెల్యే రాము పతకాలతో అభినందించారు. క్రీడలపై ఎమ్మెల్యే రాము చేసిన కామెంట్లపై పలు జిల్లాల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్లో ఆంధ్రప్రదేశ్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎం.వి ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మీట్ ఆర్గనైజర్స్ అప్పలస్వామి, చౌదరి, వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.



## సానిగూడెం పెద్ద చెరువు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా యలమర్తి శీను బాబు ఎంపిక



**దెందులూరు. డిసెంబర్ 14 నవభూమి** మండలంలోని సానిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యలమర్తి శీను బాబును సానిగూడెం గ్రామ పెద్ద చెరువు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా యలమర్తి శీను బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శీను బాబును మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ తో పాటు పలువురు టిడిపి జనసేన భాజపా నాయకులు అభినందనలు తెలిపారు

## గాలాయగూడెం గోపిగుంట సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా పూజారి వెంకటేశ్వర రావు ఎంపిక





**దెందులూరు. డిసెంబర్ 14 నవభూమి:** మండలంలోని గాలాయగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గోపిగుంట చెరువు సాగు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా గాలాయగూడెం గ్రామానికి చెందిన పూజారి వెంకటేశ్వరరావు. ఉపాధ్యక్షులుగా మండూరి ధనుంజయరావు. నెంబర్లుగా పూజారి నాగమణి. అక్కల శివయ్య .పూజారి శ్రీనివాసరావు. జోగి మాణిక్యాలరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు. జనసేన నాయకులు పెద్ది శెట్టి నాని. పూజారి వెంకటరత్నం నాయుడు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మండూరి బుజ్జి గోపాల్. తెలుగు యువత అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ. సాయి తేజ బోర్వెల్స్ అధినేత పూజ రాజశేఖర్. పలువురు నూతన కమిటీ సభ్యులను అభినందనలు తెలిపారు. గాలయగూడెంలోని బాబు ఖాన్ చెరువు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా గాలాయగూడెం గ్రామానికి చెందిన చమట సుబ్బారావు అధ్యక్షులుగాను. ఉపాధ్యక్షులుగా పరసా కుమారస్వామి. నెంబర్లుగా చిలకా ధనలక్ష్మి. పాకలపాటి శ్రీనివాసరావు బైగాని కృష్ణ. ఈడుపుగంటి రాజా. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. టిడిపి సీనియర్ నేత వెన్నమనేని రాజా. పూజారి శ్రీనివాసరావు బండూరి బుజ్జి గోపాల్ తో పాటు పలువురు టిడిపి జనసేన భాజపా నాయకులు వారిని అభినందించారు

## కృష్ణ కెనాల్ సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా పర్వతనేని రంగారావు



**దెందులూరు డిసెంబర్ 14 నవభూమి** దెందులూరు మండల పరిధిలోని అత్యంత కీలకమైన కృష్ణ కెనాల్ సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా దెందులూరు గ్రామపంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వతనేని రంగారావును సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గొరిపర్తి సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దెందులూరు గ్రామ ప్రముఖులు సత్యనారాయణపురం రైతు సంఘం నేత కలపాల చంద్రశేఖర్ బుజ్జి. టిడిపి నేత నియోజకవర్గం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు ఎంపీటీసీ పెనుబోయన శేషారత్నం గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ మైనార్టీ సెల్ నేత జహీర్ అహ్మద్. పలువురు టిడిపి నేతలు రంగారావును అభినందించారు

## చిన్నకండ్లేరు చెరువు ఆయకట్టు సాగునీటి అధ్యక్షునిగా కుమార్ స్వామి





**పుల్లలచెరువు-నవభూమి:** మండలంలో సాగునీటి వినియోగదారుల సంఘాలు ఎన్నికలు ప్రశాంతగా జరిగాయి. మొదటగా ఆరు మంది ప్రాదేశిక సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం సభ్యులలో నుంచి వీరిలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. పుల్లలచెరువు మండల కేంద్రంలోని చిన్నకండ్లేరు చెరువు ఆయకట్టు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా కొలుకులూరి కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా కొండ చిన్న హనుమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పిఓ చేతులమీదుగా డిక్లరేషన్ ఫారం అందుకున్నారు. ఈ సందర్భంగా సాగునీటి వినియోగదారుల సంఘానికి అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కుమార స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నన్ను గుర్తించి నాకు ఈ భాధ్యత ఇచ్చినందుకు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకి, మండల పార్టీ అధ్యక్షుడు ఈ పయ్యావుల ప్రసాద్ కి అలాగే పార్టీ నాయకులకు, ప్రాదేశిక సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్లకండ్లేరు ఆయకట్టు కింద ఉన్న రైతులకు ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి పోరాడుతానని అలాగే చిన్నకండ్లేరు చెరువు అభివృద్ధికి పాటుపడతానని సందర్భంగా తెలియజేశాడుఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాదు. గజ్వల్లి భాస్కరరావు. మాజీ సర్పంచి వేముల కిష్టయ్య. ఎంపీటీసీ రాధాకృష్ణ. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ. మండల నాయకుడు అనిల్. బడిపాటి ఆంజనేయులు. మాజీ వైస్ సర్పంచి చిరదల రవి రైతులు అధ్యక్షులను ఉప అధ్యక్షులను ఘనంగా సన్మానించారు

## పీవీకె కెఐటీలో "ఏఐ ఇంటిగ్రేటెడ్ నెక్స్ట్ జనరేషన్ సెమీకండక్టర్ డివైసెస్" పై జాతీయ స్థాయి ఎఫ్‌డీపీ కార్యక్రమం

**అనంతపురం డిసెంబర్ 14 నవభూమి** పి వి కె కె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 16 నుండి 21 వరకు జాతీయ స్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) "ఏఐ ఇంటిగ్రేటెడ్ నెక్స్ట్ జనరేషన్ సెమీకండక్టర్ డివైసెస్" అనే అంశంపై జరగబోతోంది. ఈ ఎఫ్‌డీపీ ద్వారా సెమీకండక్టర్ టెక్నాలజీలో కొత్త ట్రెండ్స్, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క పాత్ర మరియు అన్వయంపై లోతైన అవగాహన కల్పించబడుతుంది. దేశవ్యాప్తంగా వివిధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొనవచ్చు. కార్యక్రమంలో వ్యాసాలు, ప్రాజెక్టుల వివరాలు, తాజా ఆవిష్కరణలు మరియు పరిశోధనాల పై ప్రత్యేకంగా చర్చ జరుగుతుంది. దీనికి సంబంధించిన పోస్టరును నేడు కళాశాల చైర్మన్ డా. పల్లె కృష్ణ కిషోర్ గ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డా. కిరణ్ కుమార్, డా. లక్ష్మీ నరసప్ప, డా. చంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దత్తాత్రేయ జయంతి సందర్భంగా భారీ అన్నదానం





**నెల్లూరు,డిసెంబర్ 14,(నవభూమి)::** శ్రీ దత్తాత్రేయ జయంతి మహోత్సవం సందర్భంగా షిరిడి సాయిబాబా మందిరం ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని నిపో సెంటర్ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రధాన పూజారి సతీష్ ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి.. భారీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా మందిరం ఇంచార్జ్ జి శివరాం మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని నిప్పు సెంటర్ ప్రాంతంలో వెలసి ఉన్న శిరిడి సాయిబాబా మందిరంలో 1992వ సంవత్సరం నుంచి నిత్య అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శ్రీ దత్తాత్రేయ జయంతి మహోత్సవం సందర్భంగా సుమారు 3000 మందికి భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ అన్నదానం కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా మందిరం ట్రస్ట్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సెక్రటరీ పీవీ మోహన్ రామిరెడ్డి, అడ్మిన్ కమిటీ దయాకర్ రెడ్డి,

## పుట్టపర్తిలో 15 సాగునీటి స్థానాలు టీడీపీకి ఏకగ్రీవం

### ఏకగ్రీవమైన సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె

### 15న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందన సభ

**అనంతపురం డిసెంబర్ 14 నవభూమి** పుట్టపర్తి నియోజకవర్గంలో జరిగిన 15 సాగునీటి సంఘం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు 15 స్థానాలు టీడీపీకి ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవమైన 15 మంది అధ్యక్షులతోపాటు ఉపాధ్యక్షులను డైరెక్టర్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు అభినందించి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సాగునీటి సంఘం ఎన్నికల్లో టీడీపీ తరపున గెలుపొందిన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ,డైరెక్టర్లు కు ఎమ్మెల్యే చేతుల మీదుగా పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10 గంటలకు అభినందన సభ ఏర్పాటు చేసినట్లు నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా(రేపు)ఆదివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమానికి సాగునీటి సంఘం ఎన్నికల్లో ఎన్నుకోబడిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో పాటు డైరెక్టర్లు అందరూ హాజరుకావాలని కోరారు.



# ములుముడి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా నరసయ్య,ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు



**నెల్లూరు,డిసెంబర్ 14,(నవభూమి)::**నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని ములుముడి గ్రామంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమైయ్యాయి. ఈ ఎన్నికలో అధ్యక్షుడుగా అట్ల నరసయ్య,ఉపాధ్యక్షుడుగా పరుచూరి శ్రీనివాసులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు,ఉపాధ్యక్షులకు ఎంపిక ధ్రువీకరణ పత్రాలను ఎన్నికల అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా సాగునీటి సంఘం అధ్యక్షుడు అట్ల నరసయ్య మాట్లాడుతూ ములుముడి సాగునీటి సంఘం అధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ములుముడి గ్రామం దగ్గర ఉన్న సిద్ధి చెరువు అభివృద్ధికి.. సిద్ధి చెరువు క్రింద 600 వందల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.రైతులకు ఏ సమస్య అయినా పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ వసతి గృహాలపై ఏపీ మైనారిటీ అఫైర్ ప్రభుత్వ సలహాదారుడు ఎంఏ షరీఫ్ సమీక్ష

**అనంతపురం, డిసెంబర్ 14 నవభూమి** అనంతపురం నగరంలోని ఆర్. అండ్.బి అతిథి గృహంలో శనివారం మైనారిటీ వెల్ఫేర్, కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు, మైనారిటీ వసతి గృహాలపై ఏపీ మైనారిటీ అఫైర్ ప్రభుత్వ సలహాదారుడు ఎం.ఏ.షరీఫ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి శాఖను అనగా మైనారిటీ వెల్ఫేర్, మైనారిటీ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు, మైనారిటీ వసతి గృహాలు (ప్రీ మెట్రిక్ %డ% పోస్ట్ మెట్రిక్) , ఉర్దూ అకాడెమీ శాఖల యందు గతంలో నిర్వహించిన, ప్రస్తుతం నిర్వహించుచున్న అభివృద్ధి పథకాల గురించి సవివరంగా ఆయన సమీక్ష చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి శాఖలో పెండింగ్ లో ఉన్న ప్రతిపాదనలు మరియు సమస్యలను వివరంగా రివ్యూ చేయడం జరిగింది. మైనారిటీ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, వాటిని అర్హులైన వారికి అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, జి. రామసుబ్బారెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.సుబ్రమణ్యం, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ షేక్ రహీం, క్రిస్టియన్ మైనారిటీ డిపిఎం మధుసూదన్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (పోస్ట్ మెట్రిక్ అండ్ ప్రీ మెట్రిక్) మరియు ఉర్దూ అకాడెమీ (అనంతపురము, కదిరి, తాడిపత్రి) , అ శాఖల యందు పని చేయు సిబ్బంది పాల్గొన్నారు.



# నీటి సంఘం అధ్యక్షులుగా రవిశంకర్ ఏకగ్రీవం









**ఉప్పలగుప్తం(నవభూమి)** ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నీటి సంఘం ఎన్నికలు మండల తాసిల్దార్ దివాకర్ ఎన్నికల అధికారిగా ప్రశాంతంగా కొనసాగింది నీటి సంఘం అధ్యక్షులు జనసేన పార్టీ తరఫున మోటూరి రవిశంకర్ వైస్ ప్రెసిడెంట్ గా తెలుగుదేశం పార్టీ సభ్యులు దున్నాలఆదినారాయణమూర్తిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికైన అభ్యర్థులను జనసేన టిడిపి నాయకులు అభినందించండి ఈ కార్యక్రమంలో చిక్కం సూర్యనారాయణ మూర్తి, వానపల్లి పాలెం సర్పంచ్ నల్ల వెంకటేశ్వరరావు, పెయ్యల దుర్గారావు, చిక్కం భీముడు, నాగులపల్లి పాపయ్య రాజు, రవణం మధు, చిక్కం వెంకటకృష్ణ, చిక్కం ఉమేష్, చిక్కం కాసు, పోలిశెట్టి శివ, మధుర నరసింహమూర్తి, మధుర ప్రతాప్ కోడి శివ, సాలాది తాతారావు, టిడిపి జన సైనికులు ఎన్నికైన అభ్యర్థులను మాజీ నీటి సంఘం అధ్యక్షులు గారపాటిరాజారావు ఇంటిదగ్గర ఇంటి వద్ద స్వాగతం పలుకుతూ నీటి సంఘం సాల్వాల్ కప్పి అభినందించారు

# బాబ్జి మాస్టర్ కుటుంబాన్ని పరామర్శించిన వివిధ రాజకీయ నాయకులు

**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం గ్రామ పంచాయతీకి చెందిన సీనియర్ జనసేన నాయకులు చిక్కం సూర్య మోహన్ తండ్రి మరణించారు వారి కుటుంబాన్ని శనివారం వివిధ రాజకీయ నాయకులు ఆయనకు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కల్వకొల తాజాజి, కాంగ్రెస్ ఇంచార్జ్ అయితాబత్తుల సుభాషిని, పేయ్యల దుర్గారావు, చిక్కం ఉమేష్, మధుర ప్రతాప్, ఆకుల సూర్యనారాయణ మూర్తి, గాలిదేవర సురేష్ వంగలపూడి నరసింహమూర్తి, తాళ్ల శ్రీనివాసరావు, బూలా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు





# బాలకృష్ణ అభిమాని బెల్లంకొండ రమణయ్యకు నివాళులు అర్పించిన చేజర్ల



**కోవూరు,డిసెంబర్ 14,(నవభూమి)::** నందమూరి బాలకృష్ణ వీరాభిమాని,తెలుగుదేశం పార్టీ కార్యకర్త బెల్లంకొండ రమణయ్య అనారోగ్య మృతి చెందగా,కోవూరు రాళ్ళమిట్టలోని బెల్లంకొండ రమణయ్య నివాసంలో రమణయ్య పార్థివ దేహానికి,తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి నివాళులు అర్పించారు.వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు బుదవరపు శివకుమార్,మరుబోయిన వెంకటేశ్వర్లు,ఇందుపూరు మురళీ కృష్ణ రెడ్డి,వల్లేపు సురేష్,సజ్జా అశోక్,తదితరులు ఉన్నారు.

# నిరుపేదల ఆశీస్సులే సీఎం చంద్రబాబుకు శ్రీరామ రక్ష

## 4 విడతలలో 28 లక్షల 94 వేల 245 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశాం

## అనారోగ్య పీడితులను ఆదుకున్న సిఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు,డిసెంబర్ 14,(నవభూమి)::** అధికారంలోనికి వచ్చిన ఆరు నెలల వ్యవధిలో అనారోగ్య పీడితులకు 4సార్లు ముఖ్యమంత్రి సహాయనిధి అందచేసిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొనియాడారు.నెల్లూరు నగరంలో మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి చెందిన చంద్రగిరి దేవరాజు 66 వేల 6 వందల 51 రూపాయలు,ఇందుకూరు పేట గ్రామానికి చెందిన కాకాని నీరజ 35 వేలు కోవూరు గ్రామానికి చెందిన పాకం సుజాత 85 వేల 44 రూపాయలు కొడవలూరు గ్రామ వాసి మారంరెడ్డి కౌసల్యమ్మ 2 లక్షల 2 వేల 483 రూపాయల మొత్తం 3 లక్షల 88 వేల 578 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటి వరకు 28 లక్షల 94 వేల 245 రూపాయల చెక్కులు పంపిణి చేసినట్లు వివరించారు. సిఎంఆర్ ఎఫ్ చెక్కులు అందుకున్న అనారోగ్య పీడితులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో విడవలూరు టిడిపి ఇంచార్జి అడపాల శ్రీధర్ రెడ్డి, యువ నాయకులు బెజవాడ వంశీ రెడ్డి,బుచ్చిరెడ్డి పాళెం టిడిపి ఇంచార్జి అడపాల అనీష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# మల్కాపురం కొవ్వలి నీటి సంఘం అధ్యక్షులుగా

## వెలమాటి రాంబాబు,నేరుసు వెంకటరమణ ఏకగ్రీవ ఎంపిక



**దెందులూరు, డిసెంబర్ 14 నవభూమి** మండలంలోని మల్కాపురం సాగునీటి వినియోగదారుల సంఘం రాళ్లకోడు తూము నెంబర్ వన్ కు అధ్యక్షులుగా కొవ్వలి గ్రామం మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నేత వెలమాటి రామచంద్ర ప్రసాద్ (రాంబాబు)ను అధ్యక్షులుగా ,బట్న రామ్మోహన్ రావు ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. కొవ్వలి రెండో నెంబర్ తూమ్ సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా కొవ్వలి గ్రామానికి చెందిన నెరుసు వెంకటరమణను అధ్యక్షులుగా, వల్లభనేని సూర్య ప్రకాష్ ను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకుంటున్న వేలమాటి రామచంద్ర ప్రసాద్ (రాంబాబు ),నేరుసు వెంకట రమణలు మాట్లాడుతూ రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా రైతుల సాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. దెందులూరు కృష్ణ కాలువ సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా పర్వతమైన రంగారావు,ఉపాధ్యక్షులుగా గౌరిపర్తి సత్యనారాయణ లను ఎన్నుకున్నారు.



తామరచెరువు సాగునుడి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా గౌరిపత్తి నాగసంధ్య,ఉపాధ్యక్షులుగా దాసి వెంకటస్వామి మరో 10 మంది మెంబర్లను ఎన్నుకున్నారు. దెందులూరు సోమసముద్రం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా కూచిపూడి ఉదయ భాస్కర్, వైస్ చైర్మన్ గా మిరియాల లక్ష్మణరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, దెందులూరు క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ,. ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం పలువురు టిడిపి నేతలు ఉన్నారు.

# దెందులూరులో సాల్వేషన్ ఆర్మీ నూతన చర్చ్ ప్రారంభోత్సవం



**దెందులూరు.డిసెంబర్ 14 నవభూమి** దెందులూరు లో నూతన సాల్వేషన్ ఆర్మీ చర్చిని సాల్వేషన్ ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ ఎం స్టాలిన్ వైయస్ కేజీల. స్టాలిన్ ప్రారంభోత్సవం చేశారు. గ్రామానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు పల్లె యోహాను చంద్రహాస చర్చి నిర్మాణం ఇచ్చిన స్థలంలో నూతన చర్చిని నిర్మించారు. సాల్వేషన్ ఆర్మీ డివిజనల్ కమాండర్ జే మోషే ఆధ్వర్యంలో దెందులూరు కోర్ ఆఫీసర్ ఎం రమణయ్య అధ్యక్షతన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దెందులూరు గ్రామానికి విచ్చేసిన రాష్ట్రీయ అధికారి ఎం స్టాలిన్ వైయస్ కేజియా స్టాలిన్లకు దెందులూరు బస్టాండ్ సెంటర్ నుంచి గౌడ వీధిలోని నూతన చర్చి వరకు సంఘస్తులు గృహ సమితి సభ్యులు సండే స్కూల్ చిన్నారులు ఘన స్వాగతం పలికారు. నూతన చర్చ్ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కలలు దంపతులు అన్నారు. కార్యక్రమంలో డివైస్ టి శ్యాంబాబు రిటైర్డ్ ఆఫీసర్ జోషియా కోర్ ఆఫీసర్లు సంఘ సభ్యులు ఉన్నారు ఘన సన్మానం అనంతరం నూతన చర్చి స్థల దాతలు పల్లె హర్షవర్ధన్ సిలువ కుమారి యుగంధర్అనితా కుటుంబ సభ్యులు లెఫ్టినెంట్ కల్నల్ దంపతులనుసన్మానించి జ్ఞాపకను అందజేశారు. స్థలం ఇచ్చినందుకుగాను స్థల దాతలను వారు ఘనంగా సన్మానించారు

# ఘనంగా టిడిపి నేత సాయి తేజ బోర్వెల్స్ అధినేత పూజారి రాజశేఖర్ జన్మదిన వేడుకలు



**దెందులూరు డిసెంబర్ 14 నవభూమి** గాలాయగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సాయి తేజ బోర్వెల్స్ అధినేత. గాలయ గూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పూజారి రాజశేఖర్ జన్మదిన వేడుకలు దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. టిడిపి సీనియర్ నాయకులు వెన్నమనేని రాజా. సానిగూడెం గ్రామం మాజీ సర్పంచ్ తలమర్తి శీను బాబు. డాక్టర్ పసుమర్తి మధు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు తదితరుల ఆధ్వర్యంలో గాలాయగూడెం గ్రామానికి చెందిన టిడిపి నేత సాయి తేజ బోర్వెల్స్ అధినేత పూజారి రాజశేఖర్ వేడుకలు టిడిపి నేతల కార్యకర్తల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి జనసేన నాయకులు భాజపా టిడిపి నాయకుల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధ్యక్షులు ఏనుగు రామకృష్ణతోపాటు పలువు టిడిపి జనసేన భాజపా నాయకులు ఉన్నారు



## జర్నలిస్టులను దాడి చేస్తే నిందితులను

# కఠినంగా శిక్షించాలి

- ◆ అన్నియూనియన్లు కలసి పోరాడుతాం జర్నలిస్టులకు అండగాఉంటాం
- ◆ సుప్రీంకోర్టు నిబంధనలను పాటించని ప్రభుత్వాలు
- ◆ సమాజ హితం కోరే జర్నలిస్టులపై దాడులు చేస్తారా

**అనంతపురం బ్యూరో డిసెంబర్ 14 నవభూమి** పార్టీలు, కులాలు, మతాలు పక్కనపెట్టి నిత్యం సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులపై దాడులు చేయడం సమాజం కాదు. రాష్ట్రంలో ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరిగిపోయాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసు ఉన్నతాధికారులు జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి. దాడి చేసిన నిందితులకు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి. సుప్రీంకోర్టు జర్నలిస్టుల రక్షణకు అనే క చట్టాలను రూపొందిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు చేయడం లేదని, పోలీసు ఉన్నతాధికారులు కూడా తగిన చర్యలు నిందితులపై తీసుకోలేదని భవిష్యత్తులో అన్ని యూనియన్లు కలిసి పోరాటం చేస్తామని జర్నలిస్టులకు అండగా ఉంటామని జర్నలిస్టుల సంఘాల నాయకులు పయ్యావుల ప్రవీణ్, రామాంజనేయులు, మచ్చా రామలింగారెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని వీటినీ నివారించేందుకు జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని జర్నలిస్టులపై దాడులకి పాల్పడే వారిపై కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ వద్దగల అంబేద్కర్ విగ్రహం దగ్గర వర్కింగ్ జర్నలిస్టులు సాక్షి విలేకరులపై నిన్న కడప జిల్లా పులివెందులలో జరిగిన దాడికి నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టు సంఘాల యూనియన్ నేతలు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు జర్నలిస్టులపై దాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్యని ఇటువంటి చర్యలు వల్ల మీడియా స్వేచ్ఛను హరించడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఆలోచించి జర్నలిస్టుల మీద దాడులు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ దృష్టి సారించాలని జర్నలిస్టులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని పయ్యావుల ప్రవీణ్, రామాంజనేయులు, రామలింగారెడ్డిలు డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జర్నలిస్టు యూనియన్లతో మాట్లాడి జర్నలిస్టులు కూడా ఐకమత్యంగా ఉద్యమాలు చేయాలని రాబోవు రోజుల్లో అనంతపురం జిల్లాలో జర్నలిస్టుల జేఏసీ ఐక్యవేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్ని యూనియన్లను ఒక వేదిక మీదకు తెచ్చి పోరాటం చేస్తామని ప్రకటించారు. సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి అటు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ నీతి నిజాయితీగా పనిచేసే వారు ఎవరైనా ఉన్నారంటే జర్నలిస్టులు మాత్రమేనని పేర్కొన్నారు. ఎటువంటి లావా పేక్షను ఆశించకుండా నిత్యం సమాజం కోసం పనిచేసే వ్యక్తులు జర్నలిస్టులే అని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. సమాజంలో జరిగే అవినీతి గురించి నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడానికి ప్రధాన కారణం జర్నలిస్టులేనని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ సభ్యులు బడ శ్రీనివాస్ రెడ్డి,, సాక్షి ప్రతినిధులు శివారెడ్డి, సాక్షి ఎడిషన్ ఇంచార్జ్ మహేష్ రెడ్డి, సాక్షి రామలింగారెడ్డి, ఇనయ తు ల్ల మురళి,నగేష్, బాలు, విరేష్, వేణు, పద్మనాభ రెడ్డి, వైఎస్ఆర్ టీవీ సాయినాథ్ రెడ్డి, సాకే హరి, త్యాగరాజు, సాయి, రఘు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రిపోర్టర్లు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం






**ఎమ్మిగనూరు,డిసెంబర్ 14నవభూమి):** నందవరం మండలం చిన్న కొత్తిలి డిస్ట్రిబ్యూటర్ సాగినీటి సంఘం ఎన్నికలు ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు.నందవరం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తహశీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన సాగునీటి సంఘం చిన్నకొత్తిలి డిస్ట్రిబ్యూటర్ (డబ్ల్యూయుఏ)ఎన్నికలలో టీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.కూటమి ప్రభుత్వానికి చెందిన డబ్ల్యూయుఏ 31వ ప్రెసిడెంట్ గా మాజీ ఎంపీపీ చిన్న నరసింహారెడ్డి కుమారుడు ఎన్ గోవర్ధన్ రెడ్డి,32వ ప్రెసిడెంట్ గా బి వీరేష్ నందవరం,33వ ప్రెసిడెంట్ గా అమర్నాథ్ రెడ్డి గురజాల,34వ అయ్యన్న గుడికల్,35వ బి నాగేష్ కలుగొట్ల డబ్ల్యూయుఏ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్ లు,వైస్ ప్రెసిడెంట్ లు,టీసీ మెంబర్లు ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి శాలువ కప్పి పూలమాలవేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి,మాచాని శివశంకర్,ముగతి భార్గవ్ యాదవ్,గట్టాల రంగన్న,కొండారెడ్డి,కాపు వీరారెడ్డి, గోపాల్,చిన్నదావీదు,ఏసేపు, ఆంధ్రయ్య,బుడ్డ రంగన్న,చాకలి రామకృష్ణ,టిడిపి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘం ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక

**కౌతాళం, డిసెంబర్ 14(నవభూమిన్యూస్)** మండలంలో శనివారం జరిగిన సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో బదినేహాళ్, ఉప్పరహాళ్, ఏరిగేరి గ్రామాల సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా టిప్పు సుల్తాన్, ఉపాధ్యక్షులుగా బి.లక్ష్మి ఎన్నికయ్యారు.అలాగే కౌతాళం మేజర్ సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా డి.రఘురాం, ఉపాధ్యక్షులుగా జి.రామాంజనేయ రాజు మాధవరం మేజర్ ఉరుకుంద, ఓబులాపురం,కామవరం, బంటకుంట గ్రామాల సాగు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా చిన్న సిద్దయ్య ,ఉపాధ్యక్షులుగా జె రంగస్వామి, నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘం అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు మరియు వినియోగదారుల కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి తెలుగు రైతు సంఘం జిల్లా కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు సన్మానం చేశారు.నూతనంగా ఎన్నికైన వారికి మరియు మండల డిప్యూటీ తహసిల్దార్ రజనీకాంత్ రెడ్డి , ఎంపీడీవో సుబ్బరాజు, మండలంలోని వివిధ గ్రామాల వీఆర్వోలకు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సాగునీటి వినియోగదారుల కమిటీ సభ్యులతో మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండగా నిలవాలని ఎన్డీఏ కూటమికి రైతులలో మంచి పేరు తీసుకురావాలని తెలియజేసిన తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు, టిడిపి సీనియర్ నాయకులు కురువ వీరేష్ , కౌతలం మండలం ఎన్డీఏ కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ కోతలు

**కౌతాళం, డిసెంబర్ 14(నవభూమి న్యూస్):** కౌతాళం గ్రామంలో కొన్ని ట్రాన్స్ ఫార్మర్లకు ఆదివారం మరమ్మతు పనులు చేపట్టనుండడం వల్ల ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని కౌతాళం మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు. కావున కౌతాళం గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

# శ్రీ దేవి ఆలయ గోపురం నిర్మాణానికి శంకుస్థాపన



**మాడుగుల డిసెంబర్ 14 నవభూమి** మాడుగుల లో సివిల్ అండ్ ఆర్టీసీ ఆటో మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీదేవి ఆలయ గోపురం పనులకు సంబంధించి శనివారం ఉదయం ఆలయ అర్చకులు నున్న శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ గౌరవ అధ్యక్షులు శ్రీనాధు శ్రీనివాసరావు శంకుస్థాపన పనులు నిమిత్తం కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు.ఈ గోపురం నిర్మాణానికి సుమారు 15 లక్షల దాకా ఖర్చు అవుతుందని దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించాలని ఆలయ కార్యదర్శి అన్నంనీడి ప్రసాదరావు కోరారు.ఈ కార్యక్రమం లో ఆలయ గౌరవ అధ్యక్షులు ఎస్వి కొండల రావు,మోటార్ యూనియన్ సభ్యులు బి నరసింహమూర్తి , బత్తుల యల్లారావు , తాడి గణేష్ , మెకానిక్ ప్రసాద్ , యుద్ధం కొండాజీ మోటార్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సర్ధార్ గౌతు లచ్చన్న గారి విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానం



**దెందులూరు డిసెంబర్ 14 నవభూమి** ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు సాధారణ పేద గీత వృత్తి కులంలో పుట్టి గౌడ ఉపాకులాలు ఐక్యం చేసే విధంగా జీవో నెంబర్..16 రూపకల్పనకు ముందుండి పోరాడి సాధించి గౌడ ఉపకులాల బిడ్డలను ఐక్యం చేసిన నాయకులు బహుజన కులాల అభివృద్ధికీ రాజ్యాధికారం మూలం అని గ్రహించి రాజాజీ తో కలసి స్వతంత్ర పార్టీ ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా బహుజన వర్గాల నాయకులని శాసన సభలకు పంపించిన నాయకులు, అంటరాని తనాన్ని నిరోధించడానికి హరిజన వాడల్లో భక్తి గీతాలు ఆలపించి హరిజనులకు దేవాలయ ప్రవేశం కల్పించిన మహానుభావులు శ్రీ శ్రీ శ్రీ సర్ధార్ గౌతు లచ్చన్న గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం...15 ఆదివారం మద్యాహ్నం 1 గంటకు జరుగుతుందని బస్టాండ్ సెంటర్, నూజివీడు పట్టణం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు గౌడ పెద్దలు, బహుజన సంఘాల నాయకుల చేతుల మీదుగా జరుగును.కావున గౌడ బిడ్డలు బహుజన వర్గాల నాయకులు తప్పనిసరిగా హాజరై ఆ మహనియూని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుకుంటున్నాము.తప్పనిసరిగా గౌడ పెద్దలు, గౌడ రిజర్వేషన్ వైన్ సిండికేట్ సభ్యులు, అన్ని గౌడ సంఘాల నాయకులు హాజరు కావాలని కోరుతున్నామని జై గౌడ సేన దెందులూరు నియోజకవర్గం నాయకులు చల్ల చింతలపూడి గ్రామ ప్రముఖులు నూతి రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు

# కేంద్ర మంత్రి పీయూష్ గోయిల్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**మాడుగుల డిసెంబర్ 14 నవభూమి** నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన ఢిల్లీలో కేంద్ర వాణిజ్య పరిశ్రమ శాఖ మంత్రి పీయుష్ గోయిల్ డిల్లీలో ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయన నియోజక వర్గం స్థితిగతుల గురించి వివరించారు.నియోజక వర్గానికి ఉపాధి అవకాశాలు కలిగేలా , నియోజక వర్గం అభివృద్ధి చెందే విధంగా ఒక పరిశ్రమను లేదా ఎస్ ఈ జెడ్ ను నియోజక వర్గానికి మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు , అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా ప్రమాణ స్వీకారం




**బాపట్ల– నవభూమి** బాపట్ల జిల్లా బాపట్ల మండలం ఆదివారం బాపట్ల అర్బన్ డెవలప్మంట్ అథారిటీ చైర్మన్ గా శ్రీ సలగల రాజశేఖర్ బాబు గారి ప్రమాణ స్వీకార మహొత్సవ కార్యక్రమం జరుగును ఈ కార్యక్రమం లో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ కుమార్ మరియు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం లో అందరూ శాసన సభ్యులు హాజరు అవుతారు కావునా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ, బిజెపి పార్టీ, నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరుతున్నాను

## మనకు తెలిసిన, మనం చూసిన ఏకైక యుగపురుషుడు ఎన్టీఆర్: సీఎం చంద్రబాబు

**విజయవాడ–నవభూమి:** జగద్విఖ్యాత మహా నటుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నందమూరి తారకరామారావు తొలి చిత్రం మనదేశం విడుదలై 75 ఏళ్లయిన సందర్భంగా ఈ వేడుక జరుపుకుంటున్నామని చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మనదేశం చిత్ర నిర్మాత కృష్ణవేణి గారు కూడా హాజరవడం విశేషమని అన్నారు. ఆమెకు ఇప్పుడు 102 సంవత్సరాలని, ఆమె పట్టుదలను మెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంతో పట్టుదలతో రావడమే కాకుండా, ఎలాంటి డిస్ట్రబెన్స్ లేకుండా ప్రశాంతంగా కూర్చున్నారని వివరించారు. అందుకు కారణం ఆమె జీవితంలో క్రమశిక్షణ అని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు రావడం హర్షణీయమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. దగ్గుబాటి సురేశ్, మాజీ ఎంపీ జయప్రద, ప్రభ, కృష్ణంరాజు అర్ధాంగి శ్యామల, ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, కేఎస్ రామారావు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో సమర్థంగా నిర్వహిస్తున్నందుకు టీడీ జనార్ధన్ ను అభినందిస్తున్నానని తెలిపారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ లేకపోతే ఈ కార్యక్రమం లేదని అన్నారు. ఎన్టీఆర్ కు భారతరత్న సాధిస్తామని, ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వడం అంటే తెలుగుజాతిని గౌరవించడమేనని స్పష్టం చేశారు.

ఇవాళ మనం ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుక జరుపుకుంటున్నామన్నారు.

# జిల్లాలో 83 సాగునీటి వినియోగ సంఘాలు ఏర్పాటు. కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం డిసెంబర్ 14. (నవభూమి ప్రతినిధి).** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో. పంటలకు సాగు, గ్రామా లకు త్రాగు నీటి విడుదలలో కీలకపాత్ర పోషిం చే 83 సాగునీటి వినియోగ దారుల సంఘాలు ఏర్పాటు కాబడ్డాయని ప్రాదేశిక నియోజకవర్గాలకు, సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలను శాంతియుత, ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. గోదావరి మధ్య డెల్టా మరియు గోదావరి తూర్పు డెల్టాలో మొత్తం 990 ప్రాదేశిక నియోజకవర్గాలకు గాను 983 ప్రాదేశిక నియోజక వర్గాలకు ఎన్నికలు నిర్వ హించడం జరిగిందని మిగిలిన ఏడు ప్రాదేశిక నియోజక వర్గాలలోఓటర్లు లేని కారణంగా ఎన్నికలు నిర్వహించలేదని ఆయన తెలిపారు. తథనుగుణంగా 83 సాగునీటి వినియోగదా రుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నా రు. సాగు నీటి సంఘాల ఎన్ని కలతో రైతులకు సకాలంలో సాగు నీరు ఇచ్చేలా పర్య వేక్షణ వ్యవస్థ గతంలో మాదిరిగా అందుబాటులోనికి వచ్చిందన్నారు. పంటలకు సాగు, గ్రామాలకు త్రాగు నీటి విడుదలలో కీలక పాత్ర పోషించే సాగునీటి విని యోగదారుల సంఘాలు ఏర్పాటు అయ్యాయన్నారు. సాగు నీటి సరఫరా కాలువల నిర్వహణ ప్రక్రియ సజావుగా జరిగి కాలువ చివరి భూము లకు సాగునీరు నీరందించేలా పర్యవేక్షణ చేసేందుకు సాగు నీటి సంఘాలు దోహదం చేస్తా యన్నారు. అదే విధంగా ఇరువురిని ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లుగా ఎన్ను కోవడం జరిగిందన్నారు వ్యవసా యం, రైతాంగ సంక్షేమమే పరమావధిగా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి, చిట్ట చివరి ఎకరం వరకూ సాగు నీరు సజావుగా పారే లక్ష్యం తో సాగునీటి సంఘాలను రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధ రించడం జరిగిందన్నారు. డిసెంబర్ 17 న డిస్ట్రిబ్యూషన్ కమిటీకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# విద్యుత్తు పొదుపు ప్రగతికి మలుపు: జేసీ టీ .శాంతి



**అమలాపురం. డిసెంబర్17.(నవభూమి ప్రతినిధి)** విద్యుత్తు పొదుపు ప్రగతికి మలుపు అని విద్యుత్తు పొదుపుగా వాడి ఆదా చేస్తూ భావితరాలకు ఇంధన వనరులపై భరోసా కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్. టీ నిశాంతి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం అమలాపురం కలెక్టరేట్ నుంచి గడియార స్తంభం వరకు నిర్వహించిన . ఇందన పొదుపు వారోత్సవాలు ర్యాలీని జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్లో జెండా ఊపి ప్రారంభించగా .ట్రాన్స్కో సిబ్బంది ఇంధనాన్ని ప్రతి ఒక్కరు పొదుపు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో అధికారులు .సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దైవజనుల సెమీ క్రిస్మస్

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



**బాపట్ల - నవభూమి:** వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దైవజనుల సెమీ క్రిస్మస్ ను బాపట్ల టౌన్ లోని సూర్య కాళీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించామని వేగేశన ఫౌండేషన్ చైర్మన్ బాపట్ల నియోజకవర్గం శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు.క్రైస్తవ సోదరులు అత్యంత ఇష్టంగా ఎదురుచూసే మాసం డిసెంబర్ నెల అని, ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ క్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపు కుంటారన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలు చేసుకోవడానికి తెలుగుదేశం ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయం చేస్తుందని, సేవే మార్గమని బైబిల్ చెప్పిన యేసు ప్రభు బైబిల్ ఆ మాటలను అనుసరిస్తూ నిజం చేసే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు గా పేద వర్గాలకు మేలు చేసే విధంగా తాను పని చేస్తానన్నారు. యేసుక్రీస్తు బోధనలు, ఆయన చూపిన మార్గం అను సరణీయమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. దైవజనుల సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీస్తుబోధనలు నేటి ప్రపంచానికి అవసరమన్నారు. మానవాళికి ప్రేమ, దయ, కరుణ పంచిన మహనీయుడు యేసుక్రీస్తు అన్నారు. కుల, మత వర్ణ విభేదం లేకుండా సేవా భావంతో మెలగడమే నిజమైన క్రైస్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ టి.ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రేమ కరుణ ఆప్యాయత సామరస్య విలువలు కలిగి ఉండాలన్నారు.ఈ సందర్భంగా దైవజనులకి ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, కాగిత నాగభూషణం కుమారి, సౌపాటి గ్లోరియానెట్ , కూచిపూడి ఝాన్సీ,దగ్గుమల్లి రాణి పల్లం సరోజినీ బాపట్ల నియోజకవర్గ దైవజనులు, తెలుగుదేశం, జనసేన,బీజేపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల నడక దారిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



**తిరుమల-నవభూమి:** నడకమార్గంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి శనివారం మృతి చెందాడు. బెంగళూరుకు చెందిన నవనీత్(34) హైదరాబాద్‌కు చెందిన స్నేహితుడు మహే ష్‌తో కలిసి అలిపిరి నుంచి శనివారం ఉదయం 8.30 గంటలకు తిరుమలకు బయలుదేరాడు. తిరుమలకు చేరుకోవడానికి 50 మెట్ల దూరంలో ఉండగా హఠాత్తుగా నవనీత్ కుప్పకూలిపోయాడు. వెంటనే అంబులెన్స్ ద్వారా తిరుమల అపోలో ఆస్పత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. కాగా శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు చెందిన రవికుమార్ అనే భక్తుడు అలిపిరి కాలినడక మార్గంలోనే మృతి చెందాడు.

# తెలుగు భాష అంతరిస్తే జాతి అంతరించినట్లే!

### విశ్రాంత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ

### జానమద్ది శతజయంతిలో స్మారకోపన్యాసం

### జీఓ 585ను రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**కడప-నవభూమి:** తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి ఉందని, ఇదే జరిగితే తెలుగు జాతి అంతరించిపోయినట్లేనని భారత సర్వోన్నత న్యాయస్థానం విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో శనివారం బ్రౌన్ గ్రంథాలయంలో.. డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి స్మారకోపన్యాస కార్యక్రమాన్ని జానమద్ది కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 'తెలుగు భాష వైభవం' అనే అంశంపై జస్టిస్ ఎన్వీ రమణ ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాల విభజనతో తెలుగు అతి త్వరగా మరుగునపడే పరిస్థితి కనిపిస్తోందని పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధి కోసం తెలుగును పూర్తిగా వదిలిపెట్టి ఇంగ్లీష్ కు అలవాటుపడుతున్నారన్నారు. తాను ఎన్నో దేశాల్లో చూశానని, అక్కడ ఇప్పటికీ వారి మాతృభాషలోనే బోధన జరుగుతోందని చెప్పారు. మాతృభాషలో ఉన్న అంశాలను నేర్చుకుంటే ఇతర భాషలు నేర్చుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తాను ఏడో తరగతికి వచ్చేంత వరకు ఇంగ్లీష్ నేర్చుకోలేదన్నారు. కానీ భారత అత్యున్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశానని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి మోదీ, భారత ఉపరాష్ట్రపతిగా పనిచేసిన వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులాంటి వ్యక్తులు మాతృభాషలోనే చదివారని వివరించారు. పాఠశాలలో ఇంగ్లీష్ మాత్రమే బోధించాలని ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబరు 585ను రద్దు చేయాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు.

ఇదే అంశంపై సుప్రీంకోర్టులో ఉన్న స్పెషల్ లీవ్ పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్‌లను తాను కోరానని వివరించారు. పాత విద్యా విధానాన్ని కొనసాగించాలని సూచించినట్లు తెలిపారు. తెలుగు భాష అభివృద్ధి కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు తెలుగు అకాడమీ స్థాపించారని, దానిని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇతర దేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు మన సంప్రదాయాలను తూ.చ. తప్పకుండా పాటిస్తున్నారని, ఇక్కడ కనీసం మనం ఇంట్లోనైనా పిల్లలతో తెలుగు మాట్లాడాలని కోరారు. తెలుగు భాషపై ఒక పరిశోధన కేందం ఏర్పాటు చేయాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం వివిధ సంస్థల ప్రతినిధులు జస్టిస్ ఎన్వీ రమణ దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి, జేసీ అదితిసింగ్, పలువురు సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

# తిరుమలలో లావణ్య త్రిపాఠి

**తిరుమల-నవభూమి**: సినీ నటి లావణ్య త్రిపాఠి శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయాధికారులు ఆమెకు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూ ప్రసాదాలు అందించారు. ఆలయం వెలుపల ఆమెను చూసేందుకు సినీ అభిమానులు ఆసక్తి చూపారు.



# స్వచ్ఛ సైనికులుగా విద్యార్థులు

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి

**అమరావతి-నవభూమి:** స్వచ్ఛాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం విద్యార్థులను స్వచ్ఛ సైనికులుగా తయారు చేసే ఆలోచనలో ఉందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. శనివారం రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ (ఏపీఎసఐఆర్‌పీఆర్) కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి పర్యావరణం పట్ల బాధ్యతగా వ్యవహరించేలా అవగాహన కల్పించేందుకు వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.



బాపట్ల, శ్రీకాళహస్తి, సామర్లకోటల్లోని విస్తరణ శిక్షణ కేంద్రాలను, జిల్లా పంచాయతీ వనరుల కేంద్రాలను భాగస్వాములను చేసి.. మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ప్రతి పౌరుడికీ శిక్షణ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జనవరి 18, మూడో శనివారంలోగా చెత్త నిర్వహణపై మొదటి స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులకు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేసిన స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్‌లో పొందుపర్చిన పది సూత్రాలపై శిక్షణ ఇవ్వాలన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా తీర్చిదిద్దడానికి ప్రతి నెలా మూడో శనివారాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్ రోజుగా నిర్వహించాలని చెప్పారు. ఆ రోజు వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర చెత్త నిర్వహణ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పట్టాభి దిశానిర్దేశం చేశారు.